**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.12-06-2018.**

# <u>గుట్కా సరఫరా, విక్రయ ముఠా గుట్టు రట్టు - 10 మంది అరెస్ట్, రూ.3 లక్షల విలువైన గుట్కాలు స్వాధీనం</u>

## *నదిలోకి ఆత్మహత్యకు యత్నించిన నిందితుడిని రక్షించిన పోలీసులు*

విజయవాడ నగర పోలీస్ శాఖ గుట్కా తయారీ మరియు అమ్మక దార్లపై ఉక్కుపాదంమోపి గుట్కా అమ్మకాలను నియంత్రించారు. ఈ క్రమంలో భాగంగా గుట్కా తయారీ కేంద్రాలయిన గుంటూరు జిల్లాలోని వెంకటాయపాలెం మరియు పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో దాడులు జరిపి తయారీ దారులను మరియు తయారీ ముడి పదార్థాల యంత్ర సామాగ్రిని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ నియంత్రణ చర్యలో భాగంగా పకడ్బందీ వ్యూహంతో వలపని గుట్కాలు సరఫరా మరియు విక్రయాలు చేస్తున్న10 మంది నిందితులను ది. 12. 06. 2018న అజిత్ సింగ్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి సుమారు రూ. 3 లక్షల విలువైన గుట్కాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసులో నిందితులైన నంబూరి శివనాగేశ్వరరావు పోలీసులను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్ధేశ్యంతో నాటకీయంగా వ్యవహరించి కృష్ణానదిలోకి దూకగా అదే సమయంలో ప్రకాశం బ్యారేజీపై విధులు నిర్వహిస్తున్న ఒన్‌టౌన్ పోలీసు సిబ్బంది ఇది గమనించి సమస్ఫూర్తి, చాకచక్యంగా వ్యహరించిన అతన్ని రక్షించడం జరిగింది.

## <u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>

1) అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన బొల్లేపల్లి నరసింహరావు (32)
2) వించిపేటకు చెందిన షేక్ మస్తాన్ వలీ (35)
3) ఒన్‌టౌన్‌కు చెందిన డోగిపర్తి శ్రీనివాసరావు (43)
4) నెల్లూరు జిల్లా కావలికి చెందిన కొణిజేటి హిమంత్‌కుమార్ (27)
5) అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన దేవకి మల్లేశ్వరవు అలియాస్ మహేష్ (39)
6) గురునానక్ కలనీకి చెందిన మహంకాళి అరుణ (33)
7) కృష్ణలంక రాణిగారితోటకు చెందిన వేల్పుల కుమార్ (38)
8) రాజీవ్‌నగర్‌కు చెందిన నంబూరి శివనాగేశ్వరరావు (45)
9) రాణీగారి తోటకు చెందిన కఠారి ఏడుకొండలు(29)
10) కేదరేశ్వరిపేటకు చెందిన వరకాల వెంకటేశ్వరరావు(36)

ఈ కేసుకు సంబంధించి ది. 12. 06. 2018న అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు గుట్కా విక్రయాలపై గురించి అందిన సమాచారంపై పైపులరోడ్డు వద్ద రోహిత్ బార్ వద్ద ఒక కిళ్లీషాపుపై దాడి చేసి, గుట్కాలు మరియు ఖైనీ ప్యాకెట్‌లను విక్రయించే బొల్లేపల్లి నరసింహరావు (32)ను మరియు అదే సమయంలో నరసింహరావుకు గుట్కాలు మరియు ఖైనీ ప్యాకెట్‌లను సరఫరా చేసేందుకు వచ్చిన షేక్ మస్తాన్ వలీ (35) మరియు డోగిపర్తి శ్రీనివాసరావు (43)లను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

తదనంతరం పట్టుబడ్డ నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ముత్యాలంపాడు దుర్గాసూపర్ మార్కెట్ సమీపంలో ఉన్న మరో కిళ్లీ దుఖాణంపై పోలీసులు దాడి చేసి అక్కడ గుట్కాలు సరఫరా చేయడానికి వచ్చిన కొణిజేటి హిమంత్‌కుమార్ (27)ను మరియు దుఖాణం యజమాని అయిన దేవకి మల్లేశ్వరవు అలియాస్ మహేష్ (39)లను మరియు హిమంత్ వద్ద గుట్కాలు కొనుగోలు చేసేందుకు వచ్చిన మహంకాళి అరుణ (33), వేల్పుల కుమార్ (38)లను అదుపులోకి తీసుకుని మొత్తం వారి వద్ద నుండి సుమారు 3 లక్షల విలువైన గుట్కాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఐతే ఈ కేసులో మరో సరఫరాదారుడైన నంబూరి శివనాగేశ్వరరావు అనే వ్యక్తి అజిత్ సింగ్‌నగర్ పోలీసులు తొలుత పైపులరోడ్డు వద్ద దాడులు నిర్వహించిన ప్రదేశం నుండి పారిపోవడం జరిగింది. పారిపోయిన శివనాగేశ్వరరావు ఆచూకీ గురించి తెలుసుకునే ప్రయత్నంలో ఉండగా శివనాగేశ్వరరావు నాటకీయంగా వ్యవహరించి కృష్ణానదిలోకి దూకి పోలీసులను భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నించగా అదే సమయంలో ప్రకాశం బ్యారేజీపై విధులు నిర్వహిస్తున్న ఒన్‌టౌన్ పోలీసులు శివనాగేశ్వరరావును రక్షించడం జరిగింది. అనంతరం సమాచారం అందుకు సింగ్‌నగర్ పోలీసులు శివనాగేశ్వరరావును అరెస్ట్ చేయడం జరిగింది. శివనాగేశ్వరరావు గుట్కాలు సరఫరా చేయడంతో పాటు పాన్‌మసాలా మరియు పొగాకు రెండు కలిపి విక్రయిస్తుంటాడు.

ఈ కేసులో తొలుత ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి విచారణలో వచ్చిన సమాచారం మేరకు మరో ఐదుగురు గట్కా సరఫరా మరియు విక్రయదారులను అరెస్ట్ చేసి మొత్తం వారి వద్ద నుండి రూ.3 లక్షల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కాల్లో సుమారు రెండున్నర లక్షల విలువైన వరిజినల్ ఆర్.ఎం.డి. (మానిక్ చంద్ కంపెనీ) గుట్కాలు ఉన్నాయి.

***మరో ఇద్దరు గుట్కా విక్రయదారుల అరెస్ట్:***

అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు నందమూరి నగర్, సాయిబాబా గుడివద్ద ఒక కిళ్ళీ దుకాణంపై దాడులు జరిపి గుట్కాలు విక్రయిస్తున్న కతారి ఏడుకొండలు మరియు వరకాల వెంకటేశ్వరరావు అను వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది.

విధి నిర్వహణలో సమర్ధవంతంగా వ్యవహరించి నిషేధిత గుట్కా విక్రయాలు మరియు సరఫరా చేస్తున్న నిందితులను పట్టుకున్న అజిత్ సింగ్‌నగర్ పోలీసు వారిని మరియు నదిలోకి దూకిన నిందితుడిని రక్షించిన ఒన్‌టౌన్ పోలీసు సిబ్బందిని విజయవాడ నగర పోలీసు కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

--xx--